ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 11.10.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో ఈరోజు సమీకృత గురుకుల పాఠశాలలకు శంకుస్థాపన చేస్తారు.

2. మూసీ సుందరీకరణ ప్రాజెక్టును తిరిగి రూపొందించుకోవాలనీ , కూల్చివేతలు అవసరం లేని విధంగా రూపొందించాలను కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి సూచించారు.

3. ఈ రోజు అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పాటిస్తున్నారు. అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

4. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు మహిసారమర్దినిగా దుర్గామాతను అర్చిస్తున్నారు.

**<u>గురుకుల పాఠశాలలు</u>**

రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాలలకు ఈరోజు శంకుస్థాపనలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో శంకుస్థాపన చేస్తారు. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వీటి నిర్మాణాలను చేపడుతోంది. ఒక్కొక్క పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునికి వసతులతో నిర్మించాలని , డిజిటల్ స్మార్ట్ బోర్డులు ,

కంప్యూటర్ సెంటర్లు , 5 వేలకు పైగా పుస్తకాలతో  గ్రంథాలయలు ఏర్పాటు చేయాలని  రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.  క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్ , ఫుట్ బాల్ , బాస్కెట్ బాల్ , టెన్నిస్ మైదానాలు ఏర్పాటు చేస్తుంది.

డెస్క్

....

**<u>సీఎం....కొండారెడ్డిపల్లి</u>**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన రేపు ప్రారంభిస్తారు. శ్రీశైలం ప్రధాన రహదారి నుంచి కొండారెడ్డిపల్లికి నాలుగు వరుసల 21 కోట్ల రూపాయల ఖర్చుతో నాలుగు  వరసల రహదారిని , 18 కోట్ల రూపాయలతో  భూగర్భ మురుగునీటి కాల్వలు నిర్మిస్తున్నారు. పూర్తైన ప్రభుత్వ కార్యాలయ భవనాలను దసరా సందర్భంగా రేపు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.

పీటీసీ..నాగర్ కర్నూలు

**<u>శంకుస్థాపన-పొన్నం</u>**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో తంగళపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన సముదాయానికి మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేశారు. నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేలా భవన నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

పీటీసీ...సిద్దిపేట

**<u>కిషన్ రెడ్డి- జీమ్ లు</u>**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.  కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను ఈ రోజు ప్రారంభించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం , సీతాఫల్ మండి ,

భీదాల బస్తీ  TRT  పార్క్ లో ఓపెన్ జిమ్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు.        సనత్ నగర్ నియోజకవర్గం రాంగోపాల్ పేట్ , మెట్లోడు గూడా గ్రౌండ్ లో కూడా మరో ఓపెన్ జిమ్ ను ప్రారంభించి, అక్కడ అమర్చిన జిమ్ పరికరలాను పరిశీలించారు. అంతకు ముందు నామాల గుండు లో దేవి నవరాత్రులు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

------MSL

<u>**కిషన్ రెడ్డి**</u>

మూసీ సుందరీకరణ ప్రాజెక్టును తిరిగి రూపొందించుకోవాలనీ  , కూల్చివేతలు అవసరం లేని విధంగా రూపొందించాలను కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. డ్రైనేజీ ఆధునీకరణ లేకుండా సుందరీకరణ ప్రాజెక్టు ఎలా తీర్చిదిద్దుతారని ప్రశ్నించారు. పూర్తి స్థాయిలో,  ప్రణాళికను ప్రజలముందు పెట్టి   ,  మూసీ ప్రణాళికను అమలు చెరయాలనీ తొందరపాటు దుందుడుగు తీరు సరికాదని కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి హితవు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని       అన్నారు.  మూసీనది సుందరీకరణకు తమ పార్టీ వ్యతిరేకం కాదని  ,  ఆ పేరుతో పేదల ఇళ్లను కూల్చడమే అభ్యంతకరకరమని అన్నారు. మూసికి ఇరువైపులా రక్షణ కట్టిన తరువాతే   ,  సుందరీకరణ పనుల చేపట్టాలని నిన్న హైదరాబాద్

జమ్మూ- కశ్మీరులో ఇటీవల జరిగిన ఎన్నికల్లో హైదరాబాద్ కన్నా మెరుగైన పోలింగ్ నమోదైంది. జమ్మూ కశ్మీరులో మొదటిసారి రాజ్యాంగం అమలవటంతో పాటూ , అంతర్జాతీయ ప్రతినిధుల పరిశీలన లో ఎన్నికలు  సజావుగా విజయవంతంగా ముగిసాయి. జమ్మూ కశ్మీరు ఎన్నికల నిర్వహణను అత్యంత సన్నిహితంగా పరిశీలించిన    BJP  నాయకుల బృందం తమ పరిశీలనను విలేకరులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా  , మొదటిసారి కశ్మీరులో భరత రాజ్యంగం అమలయిందనీ, పంచాయితీ, జిల్లా స్థాయి ఎన్నికలు  BJP హయాంలో జరిగాయని చెప్పారు ----- MS

గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. మూసీనది సుందరీకరణకు తమ పార్టీ వ్యతిరేకం కాదని , ఆ పేరుతో పేదల ఇళ్లను కూల్చడమే అభ్యంతకరకరమని అన్నారు. మూసికి ఇరువైపులా రక్షణ కట్టిన తరువాతే, సుందరీకరణ పనుల చేపట్టాలని నిన్న హైదరాబాద్ లో జరిగిన పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో అన్నారు. నగర మురుగునీటి సమస్యను చక్కదిద్దకుండా , ఇళ్లు కూల్చి పెద్ద సంఖ్యలో పేదలను నిరాశ్రయులను చేయడం సరికాదని కిషన్ రెడ్డి అన్నారు.

డెస్క్

**GIRL CHILD DAY**

ఈరోజు అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నారు. స్త్రీ పురుషుల మధ్య సమానత్వం విద్య బాలికలకు అవకాశాలు కల్పించడం ప్రాముఖ్యత గురించి ఈరోజు ప్రధానంగా చర్చిస్తారు ఈ ఏడాది భవిష్యత్తుకు బాలికల దార్శనికత అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నారు. బాలికలను సాధికారులను చేసి వారి మానవ హక్కుల పరిరక్షణ జరపవలసిన అవసరం ఉందని బాలికలు చక్కగా చదువుకొని సాధికారులయ్యేలాగా తమ భవిష్యత్తును తామే మలుచుకునే విధంగా వారికి అవసరమైన సామర్థ్యాలు ఉపకరణాలు అందించడం పైన ఈరోజు చర్చిస్తారు.

NSD

**శరన్నవరాత్రులు**

రాష్ట్రంలో శరన్నవరాత్రి  ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఆయుధ పూజ నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా  అమ్మవారు ఈరోజు మహిషాసుర మర్దిని అలంకారంలో ధర్శనమిస్తున్నారు. రేపు  విజయదశమితో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.
కాగా  తిరుమలలో బ్రహ్మోత్సవాలలో భాగంగా మలయప్ప స్వామి ఈ ఉదయం మలయప్ప స్వామికి ఈ ఉదయం రథోత్సవం నిర్వహాంచారు. ఈ రాత్రి అశ్వవాహనంపై ఊరేగుతారు. రేపు ఉదయం  6 గంటలకు ప్రారంభయ్యే చక్రస్నానంతో  ఉత్సవాలు  ముగుస్తాయి.

డెస్క్

**<u>దసరా రద్దీ</u>**

దసరా పండుగకు  సొంతూళ్లకు వెళ్లేవారితో  రైల్లే స్టేషన్లు , బస్ స్టేషన్లు కిటకిటలాడున్నాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా  ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది.  అయితే వాటిలో ప్రస్తుత చార్జీకి అదనంగా  50 శాతం వసూలు చేస్తున్నారు.  ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద బస్టాప్ ల్లో రద్దీ బాగా పెరిగింది. చాలా మంది సొంత వాహనాలపై బయలుదేరడం వల్ల జాతీయ రహదారులపై  టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల వాహనాలు నిలిచిపోతున్నాయి.

డెస్క్

....

**<u>సద్దుల బతుకమ్మ-ట్యాంక్  బండ్</u>**

రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో ట్యాంక్ బండ్ పై గత రాత్రి     బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద తొలి పూజ అనంతరం  , వేలాదిమంది మహిళలు బతుకమ్మలతో,  వివిధ కళా రూపాల ప్రదర్శనలతో ట్యాంక్ బండ్ కు      రేగింపుగా చేరుకున్నారు.  మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరైన వేడుకలలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి  , డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి  ,  పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్     ,  ఎమ్మెల్సీ కోదండరాం తదితరలు పాల్గొన్నారు.  ఈ సందర్భంగా  మంత్రి సీతక్క మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకునిచ్చే పండుగ అని     రాష్ట్రంతో పాటు విదేశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా

జరుగుతున్నాయని, ఆత్మీయత, భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకుంటున్నారని అన్నారు. 'మహిళలను ఎదుగనిద్దాం , చదువుకోనిద్దాం, రక్షించుకుందాం' అని పిలుపునిచ్చారు.

..........

**<u>సద్దుల బతుకమ్మ-అసిఫాబాద్</u>**

సద్దుల బతుకమ్మ అసిఫాబాద్ జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడుకలు గత రాత్రి ఘనంగా ముగిశాయి. కాగజ్ నగర్ ఎస్పీఎం గ్రౌండ్స్ లో నిర్వహించిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల , సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ... అసిఫాబాద్

బతుకమ్మ-జనగామ

జనగామ బతుకమ్మకుంటలో సంబరాలలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు ఆర్. బాలలక్ష్మి పాల్గొన్నారు. శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. వచ్చే ఏడాది వేడుకల నాటికి బతుకమ్మ కుంటను మరింత సుందరంగా తీర్చిదిద్దేలా చేస్తానని ఆయన చెప్పారు. పీటీసీ...జనగామ

**<u>బతుకమ్మ సిరిసిల్ల</u>**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు. సిరిసిల్లలో సంబరాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**<u>బతుకమ్మ భద్రాద్రీ</u>**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా ముగిసాయి. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కొన్నిచోట్ల నిర్వాహకులు బహుమతులు కూడా ప్రకటించారు.

పిటిసి, భద్రాద్రీ

..................

ఉత్తమ్ కుమార్ రెడ్డి

మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) అధికా రులతో చర్చించేందుకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ రోజు ఢిల్లీ వెళుతున్నారు. ఈ బ్యారేజీల పునరుద్ధరణ పనులను సిఫార్సు చేస్తూ ఎన్డీఎస్ఏ తుది నివేదిక ఇవ్వవలసి ఉంది.దీనిపై ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్ , కాళేశ్వరం బ్యారేజీల కమిటీ చైర్మన్ చంద్రశేఖరన్ తో మంత్రి సమవేశమ వుతారని అధికారవర్గాలు తెలిపాయి. కాగా డ్యాం సెఫ్టీ అథారిటీ జారీ చేసిన మధ్యంతర నివేదికలోని సిఫారసులు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ బ్యారేజీలకు తాత్కాలకి మరమ్మతులు చేసింది.

డెస్క్

**<u>విత్తనాలు-ఏపీ</u>**

రాష్ట్రం విత్తనాభివృద్ధి సంస్థలో నుంచి 15 వేల క్వింటాళ్ల శనగ విత్తనాలను ఆంధ్రప్రదేశ్ కు సరఫరా చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆ రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడితో ఫోన్ మాట్లాడారు. కిలో 90 రూపాయలుకు సరఫరా చేయనున్నట్లు విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.అన్వేష్ రెడ్డి చెప్పారు.కాగా వచ్చే యాసంగి సీజన్ లో లక్షన్నర క్వింటాళ్ల సన్నరకం వరి వంగడాలను రాష్ట్ర రైతులకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

డెస్క్

**పొన్నం**

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహన చోదకులు సీటు బెల్ట్ ధారణ వంటి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని విజయదశమి ఆయుధపూజ సందర్భంగా అందరూ ప్రతిన బూనాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రోజుకు సగటున 20 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం కూడా రహదారి ప్రమాదాలకు కారణమని ఆయన అన్నారు.

డెస్క్

**పరిహారం-కేటీఆర్**

రాష్ట్రంలో ఇటీవలి భారీ వర్షాల కారణంగా లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే ప్రభుత్వం వేల ఎకరాలకే పరిహారం చెల్లించిందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. వర్షాలు, వరదల కారణంగా 4.15 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి ప్రకటించడమే కాకుండా వ్యవసాయ శాఖ నివేదిక అందచేసిందని, కానీ 75 వేల 574 ఎకరాలకే నష్టపరిహారం చెల్లించారని ఆయన నిన్న హైదరాబాద్లో చెప్పారు.

డెస్క్

**మాదక ద్రవ్యాలు-డీజీపీ**

రాష్ట్రంలో మాదక ద్రవ్యాల చలామణి ఊసే లేకుండా చేయాలని , వాటిని నియంత్రించేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని సమకూరుస్తామని డీజీపీ జితేందర్ చెప్పారు. ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలను ఆయన నిన్న సంబంధిత అధికారులతో హైదరాబాద్ లో సమీక్షించారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ మాదకద్రవ్యాల సరఫరా అనుమానితులను పట్టుకోవాలని,విద్యా సంస్థల వద్ద నిఘా ఉంచాలని ఆయన సూచించారు.

ఈ లావాదేవీల్లో విదేశీయులు ఉన్నట్లు తేలితే వెంటన వారి వారి దేశాలకు పంపేయాలని డీజీపీ అన్నారు.

డెస్క్